TIMES OF VARTHA (02-10-2025)_times of varha main (13-2).qxd 10/2/2025 6:36 AM Page 1



# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ గురువారం, 02 - అక్టోబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 65 పేజీలు 08 వెల : 6/-


## శుభాకాంక్షలు




పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు "టైమ్స్ ఆఫ్ వార్త" విజయదశమి శుభాకాంక్షలు

### → సెలవు ←

విజయదశమి సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ వార్త' కార్యాలయానికి గురువారం సెలవు. శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం

ఎడిటర్ : మంఖాల దాసు

## చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

విజయదశమి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా సంబరాలు చేసుకుంటున్నామని తెలిపారు. సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా ఈ పండుగ నిలుస్తుందని రేవంత్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ
# ఉద్యోగులకు తీపికబురు



న్యూఢిల్లీ : కేంద్ర ఉద్యోగులు, పింఛన్‌దార్లకు విజయదశమి , దివాళీ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బుధవారం డీఏ, డీఆర్‌ను 3 శాతం మేర పెంచింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో ఈ నిర్ణయానికి ఆమో దం తెలిపారు. పెంపుదలతో దాదాపు 49.19 లక్షల మంది సర్వీసులోని ఉద్యోగులకు, 68.72 లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుంది. మొత్తం మీద 1.18 కోట్ల మందికి డీఏ, డీఆర్ మేలు జరుగుతుందని, దీనితో ప్రభుత్వ ఖజానాకు సంయుక్తంగా రూ 10,083 కోట్ల వార్షిక భారం పడుతుందని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కేంద్ర కేబినెట్ బుధవారం నాటి సమావేశంలో డీఏ డీఆర్ పెంపుదల నిర్ణయాలను ఆమోదించారని వెల్లడించారు. 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ప్రాతిపదికన ధరలు ఇతర విషయాలను పరిగణనలోకి తీసుకుని పెంపుదల నిర్ణయం తీసుకున్నారు. బేసిక్ పే , పెన్షన్ పరిధిలో ఉండే ఇప్పటి 55 శాతం డీఏ, డీఆర్‌లను మూడు శాతం కలిపి ఈ ఏడాది జులై 1 నుంచి లెక్కకట్టి ఉద్యోగులు, పింఛన్‌దార్లకు చెల్లిస్తారని మంత్రి తెలిపారు. దేశంలో గోధుమ పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ని క్వింటాలుకు 6.59 శాతం అంటే రూ 160 చొప్పున పెంచాలని కేంద్ర మంత్రిమండలి నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్‌లో ఆమోదం దక్కింది. ఇకపై క్వింటాలు ధర రూ 2,585 అవుతుంది. ఇంతకు ముందు వరకూ ఇది రూ 2,425గా ఉంది. దేశంలో ప్రధాన శీతాకాలపు అంటే రబీ పంటగా గోధుమ ఉంది. రూ 11,440 కోట్లతో పప్పుల ఉత్పత్తికి సంకల్పం దేశంలో వివిధ రకాల పప్పుల వాడకానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర సమగ్ర రీతిలో ఆత్మనిర్భరత పథకం తీసుకువచ్చింది. ఆరు సంవత్సరాల పాటు అమలులో ఉండే ఈ పథకం అమలుకు రూ 11,440 కోట్ల ఆర్థిక కేటాయింపుల నిర్ణయానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పప్పుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడమే ఈ పథకం లక్ష్యం అని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ పథకం తీసుకువచ్చారు. నిత్యావసర ఆహార సరుకులు అయిన కందిపప్పు, మినప, పెసర ఇతరత్రా పప్పుల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో ఈ పథకానికి సంకల్పించారు. 203032 నాటికి దీనిని 3650 లక్షల టన్నులకు చేర్చాలని సంకల్పించారని మంత్రి తెలిపారు.






# బీఆర్ఎస్‌తో నాకు సంబంధం లేదు

- బీసీ జీవో ఇచ్చి.. కోర్టులో కేసులు వేయించిన రేవంత్‌రెడ్డి
- ఈటల బీసీలని తప్పుదోవ పట్టించడం తగదు
- గ్రామాల్లో తప్పుడు రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయం: కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
బీఆర్ఎస‌తో తనకు ఎటువంటి సంబంధం లేదని.. ఇచ్చి పుచ్చుకోవడాల్లాంటివి కూడా లేవని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బంజారాహిల్స్ జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో బుధవారం మాట్లాడుతూ.. బాకీకార్డు అనేది ఆ పార్టీ తీసుకున్న రాజకీయ అంశమని.. దానిపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లంటూ జీవో ఇచ్చిన మరుసటి రోజే సీఎం రేవంత్‌రెడ్డి తనకు దగ్గరి వ్యక్తులతో కోర్టులో కేసులు వేయించారని ప్రచారం జరుగుతోందన్నారు. ఇక రాష్ట్రపతి వద్ద బిల్లు పాస్ చేయించాల్సిన బీజేపీవాళ్లు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. ఎన్నికలకు వెళ్లొద్దు, ఖర్చు పెట్టిన డబ్బులు వృథా అవుతాయని, ఫలితాలు వచ్చాక కోర్టుకు వెళ్లి రద్దు చేయిస్తామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించడం ద్రోహపూరిత చర్య అన్నారు. ఈ ఎన్నికలకు ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్లు తప్పుల తడకగా ఉన్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణ పూర్తిచేశామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఈ రిజర్వేషన్లలో వర్గీకరణను చూపకుండా వారిని కూడా మోసగించారన్నారు. ఎన్‌డీఎసఏ నివేదిక ఆధారంగా మేడిగడ్డను బాగు చేసేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయం చేయకుండా.. నాణ్యమైన పద్ధతిలో బాగు చేయించాలన్నారు.

# మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతి


### ఉమ్మడి ఏపీలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
అధికార కాంగ్రెస్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి (73) మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించి దామోదర్ రెడ్డి బుధవారం రాత్రి 10.10 గంటలకు కన్నుమూశారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలోని పాతలింగాల గ్రామంలో 1952 సెప్టెంబర్ 14న రాంరెడ్డి జన్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీకి 1985 లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. అప్పటి నుంచి ఆయన నల్లగొండ ఇల్లా కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకుడిగా ఎదిగారు. తుంగతుర్తి, సూర్యాపేట నుంచి ఆరుసారు ఎమ్మెల్యేగా గెలిచారు. సూర్యాపేట నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన దామోదర్‌రెడ్డి మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ జలవనరులు, ఎక్సైజ్ శాఖా మంత్రిగా పని చేసిన దామోదర్‌రెడ్డి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలోనూ ఐటీ శాఖ మంత్రిగా కొనసాగారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి సోదరుడు రాంరెడ్డి వెంకట్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా పనిచేశారు. ఖమ్మం జిల్లాలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి దేవాదాయ శాఖా మంత్రిగా కూడా వెంకట్‌రెడ్డి పనిచేస్తూ అనారోగ్యంతో మరణించారు. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం తుంగతుర్తిలో జరగనున్నాయి.

# కాంగ్రెస్‌కు మైనారిటీలు బుద్ధి చెప్పడం ఖాయం

- మైనారిటీ డిక్లరేషన్, మంత్రి పదవి ఏమైంది?: మహమూద్ అలీ
- రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కలిసిపోయాయి
- వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలుచేస్తున్న సీఎం
- ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మండిపాటు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ముస్లిం మైనారిటీలు సిద్ధంగా ఉన్నారని, త్వరలోనే అది నెరవేరబోతున్నదని మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓట్ల కోసం అసెంబ్లీ ఎన్నికల ముందు మైనారిటీ డిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్.. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు ఊసెత్తడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ఒక్క మైనారిటీకి కూడా స్థానం కల్పించలేదని, నామినేటెడ్ పదవుల భర్తీలో కూడా అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ఈ విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. రాష్ట్రంలో మసీదులు, దర్గాలను కాంగ్రెస్ పాలకులు కూలగొడుతున్నారని, సీఎం నియోజకవర్గం కొడంగల్‌లో ఒక దర్గాను, రెండు శ్మశానవాటికలను బుల్డోజర్లతో తొలిగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా కాంగ్రెస్ మార్కు సెక్యులరిజం అని ప్రశ్నించారు.

# అమెరికాలో షట్‌డౌన్

### ప్రభుత్వ సేవలకు అంతరాయం

### భారీగా ఉద్యోగులను తొలగిస్తానంటూ ట్రంప్ బెదిరింపులు

**వాషింగ్టన్ :** వ్యయ బిల్లు ఆమోదంపై ప్రతినిధి సభ సభ్యులు ఏకాభిప్రాయానికి రాలేకపోవడంతో అమెరికా ప్రభుత్వం పాక్షికంగా షట్‌డౌన్ అయింది. ప్రభుత్వ సేవలను కొనసాగించడానికి వ్యయ బిల్లును ఆమోదించడం తప్పనిసరి కావడంతో చివరి నిమిషం వరకూ ప్రయత్నాలు జరిగాయి. కానీ డెమొక్రాట్ల ప్రతిపాదనలను రిపబ్లికన్లు, రిపబ్లికన్ల ప్రతిపాదనలను డెమొక్రాట్లు తోసిపుచ్చడంతో షట్‌డౌన్ అనివార్యమైంది. 1980వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ అమెరికా ప్రభుత్వం పదిహేను సార్లు పాక్షికంగా షట్‌డౌన్ అయింది. అయితే వాటితో పోలిస్తే ఇప్పటి షట్‌డౌన్ తీవ్ర నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది. వ్యయ బిల్లుకు ప్రతినిధి సభ ఆమోదం లభించక పోవడంతో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధుల కొరత ఎదురవడంతో ఉద్యోగాల సంఖ్యను భారీగా కుదిస్తానని ఆయన బెదిరించారు. ప్రభుత్వాన్ని మరో తొమ్మిది వారాల పాటు నడిపేందుకు రిపబ్లికన్ పార్టీ రూపొందించిన వ్యయ బిల్లును ఈ నెల ప్రారంభంలో డెమొక్రాట్లు తిరస్కరించారు. షట్‌డౌన్‌ను నివారించడానికి చివరి క్షణం వరకూ రిపబ్లికన్లు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
02-10-2025


## జ్ఞానం ఎవరి సొత్తు కాదని నిరూపించిన గిరిజన బిడ్డలు

**ప్రతిభకు పేదరికం అడ్డుకాదు**

**ఎంబిబిఎస్ సీటు సాధించిన**

**నందిని వెంకటేష్. లకు ఘనంగా సన్మానం....**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్డు తండా గ్రామానికి చెందిన గుగులోత్ శంకర్ కుమార్తె నందిని గుగులో రాజు కుమారుడు వెంకటేష్ లకు ఎంబిబిఎస్ లో సీటు దక్కింది ఈ సందర్భంగా తండావాసులు రామకృష్ణ ఇద్దరి పిల్లలకు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రతిభ ఎవడి సొత్తు కాదని నిరూపించి పేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఈ గిరిజన బిడ్డలు నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని వీరిని చూసి ఇంకా మన బంజారా వాసుల బిడ్డలు మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు పేరు తెచ్చి పెట్టాలని ఆయన తండావాసులతో మన పిల్లలు చదివినప్పుడే వారికి మంచి జాబులు మంచి గౌరవం లభిస్తుందని అన్నారు.ఈరోజు తల్లిదండ్రులకు పేరు రావాలంటే చదువుకున్న పిల్లలు మంచి ఉద్యోగం వచ్చినప్పుడే వారి కుటుంబం సంతోషాలతో మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయని ఆయన తండావాసులను ఉద్దేశించి అన్నారు. పేద కుటుంబంలో పుట్టి ఉన్నతమైన చదువులు చదివి మంచి ఉద్యోగాలు తెచ్చుకున్నప్పుడే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని ఆయన తెలిపారు.

## పని సంస్కృతి మెరుగు పరిచేందుకు అందరూ కృషి చేయాలి

**రోజుకు 2.25 లక్షల టన్నుల**


**బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి**

**14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలి**

**ఏరియా జిఎం లకు**

**సింగరేణి సిఎండి బలరామ్ ఆదేశం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ ఆదేశించారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అన్ని ఏరియాల జీఎం లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎండి బలరాం మాట్లాడుతూ, గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాలను, 93 శాతం రవాణా లక్ష్యాలను మాత్రమే సాధించామని, మిగిలిన ఆరు నెలల్లో ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల వల్ల కలిగిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి వీలుగా ఇకపై ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. అదేవిధంగా గత రెండు నెలల కాలంలో సింగరేణి మనుగడకు, ఉజ్వల భవిష్యత్ కు దోహద పడే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కీలక ఖనిజాల అన్వేషణ రంగంలోనూ కంపెనీ అడుగు పెట్టిందని గుర్తుచేశారు. బొగ్గు బ్లాక్ల, ఇతర ఖనిజాల వేలంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిం దన్నారు. అదే సమయంలో సింగరేణి అంతర్జాతీయ కార్యా లయం నిర్మాణం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడం పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి బహుముఖ విస్తరణకు వెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరికీ కంపెనీ ఆర్థిక స్థితిగతులు, విస్తరణ ప్రణాళికలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతీ ఒక్క ఉద్యోగిలోనూ పని సంస్కృతిని మరింత మెరుగు పరిచేందుకు ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని, కంపెనీ మనుగడ కోసం ప్రతీ ఉద్యోగి ప్రతీ షిఫ్ట్ లో 8 గంటలు పని చేయాలని తెలిపారు. సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో రాణించ డానికి వీలుగా మానవ వనరుల సమర్థ వినియోగం అత్యవసరమన్నారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉ త్పత్తి చేయాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచినప్పుడే బొగ్గు రంగంలో సింగరేణి మనుగడ ఉ ంటుందని స్పష్టం చేశారు. ఇకపై ఏరియాల వారీగానూ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్య నారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, హైదరాబాద్ నుంచి ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న, కో ఆర్డినేషన్, మార్కెటింగ్ జిఎం టి శ్రీనివాస్, అన్ని ఏరియాల జిఎం లు, కార్పోరేట్ జిఎం లు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో జరుగుతున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచ తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్పిటిసి, 129 ఎంపిటిసి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సంబంధిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహశీల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, నామినేషన్లు, ఫిర్యాదులు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి జరిగి, ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని స్పష్టం చేశారు. సభలు, సమావేశాల నిర్వహణ కొరకు ఆయా మండల తహశీల్దార్ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఇందుకొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వివరాలను ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి అంశాన్ని లెక్కించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చులను నిర్దేశిత పరిమితికి మించకుండా చూసుకోవాలని సూచించారు. స్వతంత్ర అభ్యర్థులకు అందుబాటులో ఉన్న ఎన్నికల గుర్తులను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు, రోడ్డు షోల వద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడండి

**సర్వే నంబర్ 307లో గాజుల రామారం ప్రభుత్వ భూములను రక్షించాలి**

**పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా బడా బాబుల భరతం పట్టండి.**

**పేదలకు డబుల్ బెడ్రూంలు కట్టివ్వండి..**

**సర్వే నంబర్ 307 లోని ప్రభుత్వ భూముల్లో వెలసే వెంచర్లలో**

**స్థలాలు..ప్లాట్ లు కొని మోసపోవద్దు**

**హైడ్రా కమిషనర్ ను కలిసి కోరిన**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..ఎంఎల్సీ దాసోజు శ్రవణ్**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను కలిసి గాజుల రామారం 307 సర్వే లోని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరిన మ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శ్రవణ్..మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్యే గాజుల రామారం గ్రామంలోని 307 సర్వే నెంబర్ లోని 317 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని అన్ని డిపార్ట్మెంట్ లకు వినతిపత్రం ఇచ్చాం. సంబంధిత తహసీల్దార్ మొదలుకొని చీఫ్ సెక్రటరీ వరకు విజిలెన్స్ నుంచి హైడ్రా వరకు అన్ని సంస్థలకు కూడా గాజులరామారం లోని ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయడం జరిగింది. 307 సర్వే నంబర్ లోని ప్రభుత్వ భూముల్లో చోటు చేసుకున్న అక్రమాలను వెలికితీయడమే కాకుండా ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతులు జారీ చేయొద్దని కోరుతూ జీ హెచ్ ఎం సి కమిషనర్ కు కూడా వినతి పత్రం సమర్పించడం జరిగింది. అంతే కాకుండా గౌరవ న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించాము. కొందరు బడా భూస్వాములు , పారిశ్రామిక వేత్తలు, భవన నిర్మాణ దారులు ఇక్కడి ప్రభుత్వ భూములను ప్రైవేట్ పట్టా భూములుగా నమ్మిస్తూ తప్పుడు పత్రాలను సృష్టించి వేలకోట్ల విలువ చేసే భూములను స్వాధీనం చేసుకున్న విషయం ఇటీవల హైడ్రా కూల్చివేతలలో బయటపడింది. నెల క్రితం హైడ్రా కమీషనర్ ను కలిసి ఇదే విషయమై కంప్లెయింట్ ఇవ్వడంతో ఇమ్మీడియట్ గా యాక్షన్ తీసుకున్నారు. హైడ్రా కంచె వేసిన తర్వాత కూడా కొందరు దౌర్జన్యంగా తొలగించి మళ్ళీ కబ్జా చేస్తున్నారు. అందులో పనులు కూడా చేస్తూన్నారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలకు పాల్పడిన పెద్దలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ ని కోరడం జరిగింది. ఫెన్సింగ్ తొలగించిన వారిపై ఎందుకు కేసులు పెట్టకుండా తాత్సారం చేయడం వెనుక అధికారులకు ఉన్న ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించడం జరిగింది. వెంటనే గాజుల రామారం లోని ప్రభుత్వ భూములను కాపాడాలని అందులో పేదల ఇళ్ల జోలికి పోకుండా పేదలకు అక్కడే పక్కా ప్రభుత్వ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని, కుత్బుల్లాపూర్ తో పాటు కూకట్ పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లోని పేదలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 307 సర్వే నెంబర్లో వెంచర్ల లో ప్రజలు ఎవరు భూమి కొనవద్దని కోరుతున్నాము. ఈ ప్రభుత్వ భూమిని డబుల్ బెడ్ రూమ్స్ కి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రవణ్, ఎమ్మెల్సీగాజుల రామారం లోని 307 సర్వే నంబర్ లోని వేల కోట్ల విలువ చేసే 320 ఎకరాల భూమిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కబ్జా చేశాడు. అతనితో పాటు అనేకమంది పెద్దలు ఇక్కడి భూముల్లో వెంచర్లు వేశారు. ప్రభుత్వ భూములను కాపాడాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావ్ పోరాటం చేస్తున్నారు. ఆ భూమిని కాపాడాలని హైడ్రా కమీషనర్ ను కలిసి కోరాం. రంగనాథ్ నుంచి సానుకూల స్పందన వచ్చింది. ప్రభుత్వ భూములను కబ్జా చేసి వాటిని రెగ్యులరైజ్ చేసుకునేందుకు పార్టీలు మారి అధికార పార్టీలోకి వెళ్లిన వారిని ముఖ్యమంత్రి కాపాడుతున్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించకుండా అడ్డుపడుతూ కబ్జాదారులకు ముఖ్యమంత్రి కొమ్ముకాస్తున్నారు. ప్రజలెవరూ ఇక్కడి ప్రభుత్వ భూములను కొని మోసపోవద్దని కోరుతున్నాము.

## అప్పుల కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రభుత్వం ఆదుకునే ప్రయత్నం చేస్తుంది

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల్లో ముంచేసిందని, దానిని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అధిగమించేందుకు ఎంతో ప్రయత్నం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పుల కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడానికి ఎంతో ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కళ్యాణ లక్ష్మి 95 మంది లబ్ధిదారులకు 95 లక్షల 11,020 రూపాయలను పంపిణీ చేస్తున్నాం అన్నారు. అలాగే షాదీ ముబారక్ 349 లబ్ధిదారులకు 3 కోట్ల 49 లక్షల 40వేల 484 రూపాయలు అందించాం అని ఆయన వివరించారు. మొత్తం లబ్ధిదారులకు 4 కోట్ల 44 లక్షల 51504 రూపాయలు అందించామని, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులలో ఉన్న ఇచ్చిన మాట ప్రకారం పథకాలన్నీ అమలు చేస్తున్నాం అని, 500 కు సిలిండర్ 200 యూనిట్ల విద్యుత్ ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంద్రమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉద్యోగాలు సన్న బియ్యం పథకాలు అమలు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, నూడా చైర్మన్ కేశ వేణు, గ్రంథాలయ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో..


**బాలానగర్ పోలీస్ స్టేషన్ లో భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ..!**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

రాష్ట్రమంతట విజయదశమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ లో విజయదశమి వేడుకలను సీఐ నర్సింహా రాజు పోలీస్ సిబ్బందితో కలిసి ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి సందర్భంగా బాలానగర్ పోలీస్స్టేషనలో బుధవారం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుధాలు, రికార్డులను శుభ్రపరిచి పూలు మామిడి తోరణాలతో అలంకరించి అమ్మవారి వద్ద ఉంచి అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహారాజు మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించామన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరు ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని కోరుతూ పోలీసు సిబ్బందికి, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన నవరాత్రి ఉత్సవాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.పది రోజుల పాటు భక్తులు ఉపవాస దీక్షలతో విశేష పూజలు, కుంకుమా ర్చనలు,యజ్ఞ హెూమాలు ఘనంగా నిర్వహించారు. నిత్యం ఉదయం,సాయంత్రం వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో మహిళలు అమ్మవారిని కొలిచారు.గురువారం దసరా పండగ ఉండడంతో అమ్మవారి నిమజ్జనం శనివారం నిర్వహించనున్నారు.

## తూర్పు గూడెంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**మాజీ జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు..**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామంలోని దేవీ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గడి ముందు ప్రతిష్టాపించిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన సూర్యాపేట జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోని మాజీ ఉప సర్పంచ్ గుండ గాని మహేందర్, తొనకునూరి శ్రీనివాస్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి ఐడిఎల్ వద్ద బతుకమ్మతో చిన్నారి శిశిరా సందడి..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజా సంక్షేమం కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించి, మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే విధంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ, ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత 10వ రోజు ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యపేట జిల్లా, భగత్ సింగ్ నగర్ 19వ ,వార్డులో శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు పదవరోజు వైభవంగా నిర్వహించారు. అమ్మవారు బుధవారం నాడు మహిషాసుర మర్ధిని దేవి అవతారము లో, భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి అమ్మ మా పిల్లా పాపలను మా కుటుంబాలను చల్లగా దీవించు తల్లి అని ఈరోజు ఒడి బియ్యం, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామాత కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ రేణుకా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు.. వెంకటేష్ గౌడ్

## ముఖ్య అతిథిగా పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ,



టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి

శరన్నవరాత్రుల్లో భాగంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ దేవి పీఠం శ్రీ రేణుకా దేవి ఆలయంలో మహిషాసురమర్ధిని గా కొలువుదీరిన అమ్మవారిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా చండి హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సమ్మారెడ్డి, శ్రీధర్ పంతులు, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, మల్లేష్, యాదగిరి, నాగరాజు, రాజు గౌడ్,పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
రాష్ట్రంలో జరుగుతున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచ తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్పిటిసి, 129 ఎంపిటిసి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సంబంధిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహశీల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, నామినేషన్లు, ఫిర్యాదులు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి జరిగి, ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని స్పష్టం చేశారు. సభలు, సమావేశాల నిర్వహణ కొరకు ఆయా మండల తహశీల్దార్ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఇందుకొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వివరాలను ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి అంశాన్ని లెక్కించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చులను నిర్దేశిత పరిమితికి మించకుండా చూసుకోవాలని సూచించారు. స్వతంత్ర అభ్యర్థులకు అందుబాటులో ఉన్న ఎన్నికల గుర్తులను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు, రోడ్డు షో ల వద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో పూర్ణాహుతిలో రాజేశ్వర్ రావు దంపతులు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి
దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో సుమిత్రానగర్ (బాగ్ అమీర్) లోని శ్రీ కనక దుర్గ అమ్మవారి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రుల సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు యామిని దంపతులు ఆలయంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మహిషాసుర మర్దిని రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారి దివ్యదర్శనాన్ని గావించి దేవి కృపాకటాక్షాలకు పాత్రులు అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ "ప్రతీ ఒక్కరూ అమ్మవారినీ భక్తితో పూజలు చేస్తూ సమాజంలో మంచి ఆలోచనలు, శాంతి, ఐకమత్యం పెంపొందించుకోవాలి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్లలో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వేదమంత్రోచరణలతో దంపతులు ఇరువురిని ఆశీర్వదించి ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమం లో స్థానిక భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీకొట్టిన బైక్.. ఇద్దరికి తీవ్ర గాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎమ్మెస్సిఫారం నుండి జాన్కంపేట్ వైపు బైకు పై వెళుతున్న ఓ వ్యక్తిని మరో బైకు డీకొట్టడంతో ఆ వ్యక్తితో పాటు ఓ మహిళకు తీవ్రంగా గాయలైన ఘటన బుధవారం బాపూనగర్ వద్ద చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.బాపూనగర్ గ్రామానికి చెందిన ఇద్దరు బాపూనగర్ నుండి జాన్కంపేట్ వైపు బైక్ పై వెళుతుండగా భాపునగర్ వాగు వద్ద వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఓయువకుడు అతి వేగంగా, నిర్లక్ష్యంగా బైక్ నడుపుతూ డీకోట్టిగా మరో బైక్ డివైడర్ పై పడింది.దీంతో బైక్ పై నుండి ఇద్దరు కింద పడిపోవడంతో చేతికి,తలకు తీవ్రగాయాలై రక్తస్రావం అయింది.దీంతో స్థానికులు హుటాహుటిన వారిని నిజామాబాదు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అమ్మవారిని దర్శించుకున్న పట్టణ మున్సిపల్ కమిషనర్ రాజలింగు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని పదవరోజు అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా, పట్టణంలోని విద్యానగర్ లో నిర్వహిస్తున్న దుర్గామాత అమ్మవారి మండపాన్ని బుధవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజలింగు ను మండప నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పట్టణ మున్సిపల్ కమిషనర్ ప్రజా సేవకై నిరంతర చేస్తున్న కృషి, పరిసరాల పరిశుభ్రత, అభివృద్ధి పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత అభినందనీయమని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ, సమాజాభివృద్ధికి అధికారులు, ప్రజల మధ్య బంధం మరింత బలపడాలని, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండప పూజారి వెంకటరమణ భవాని, కమిటీ అధ్యక్షులు గాజుల శ్రీహరి, కార్యదర్శి నల్లగొని అంజయ్య, సభ్యులు ఏర్రోజు శ్రీనివాస్, తోడేటి మల్లేష్, బొంగోని కేశవులు, బుర్ర శ్రీనివాస్, గాజుల రాజయ్య, కొనగంటి రాజమౌళి, ఆకుల రోహిత్, గొల్లపల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, బైరి శేషగిరి, బొంగోని శ్రీనివాస్, బండారి రాజేశం, బొల్లు శ్యాంబాబు, తాటికొండ రమేష్ లు పాల్గొన్నారు.



# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక హోమం చేసిన రోజాదేవి రంగారావు దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ లోని సుమిత్రానగర్ లో గల శ్రీకనకదుర్గా దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా మహబలి , పూర్ణాహుతి , కలశోద్వాసన ,అనంతరం మహప్రసాదవితరణ (అన్నదానం) కార్యక్రమంలో స్థానిక భక్తులతో కలసి పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి దేవి రంగారావు..



# ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన షబ్బీర్ ఆలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ మరణించిన విషయం తెలిసిందే. బుధవారం అశోక టౌన్ షిప్ లోని ఎమ్మెల్యే నివాసం లో ప్రభుత్వ సలహాదారులు , మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించారు. అనంతరం లక్ష్మీ నర్సమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా నిజామాబాద్ నూడా చైర్మన్ కేశ వేణు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించారు. షబ్బీర్ ఆలీ వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వున్నారు.



# ఆధ్యాత్మిక చింతన అందరిలో కలిగి ఉండాలి

## ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలి : సురమోని సత్యనారాయణ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఇబ్రహీంపట్నం ప్రతినిధి
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్ర పరిధిలో భగవద్గీత అందరూ చదవాలని ఇబ్రహీంపట్నం ఈశ్వర్ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తులకు హిందూ ఆధ్యాత్మిక భవద్గీత గ్రంథం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన సురమోని బాబు సాగర్ కుటుంబ సభ్యులు, ఆలయ పూజారి అరుణ్ ఆలయ కమిటీ సభ్యులు సూరంపల్లి కాళిదాసు సాగర్, తాళ్ల వెంకటేష్ గౌడ్, సూరంపల్లి హరిదాస్ సాగర్, భద్రప్ప, బీజేవైఎం జిల్లా నాయకులు రూపక్ సాగర్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సురమోని సత్యనారాయణ సాగర్ మాట్లాడుతూ, భగవద్గీత పంపిణీ కార్యక్రమం ప్రతి హిందువు ఇంట్లో ఈ గ్రంథం ఉండాలనే ఉద్దేశంతో, గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకొని సన్మార్గంలో పయనించాలని అని చెప్పారు. ఇంకా కూడా భగవద్గీత పాఠ్యగ్రంథం ఎవరికైనా అవసరం ఉన్న పంపిణీ చేస్తామని గీతా సారాంశాన్ని విశ్వవ్యాప్తం చేయాలని సదుద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.



# అమ్మవారి సన్నిధానంలో యజ్ఞం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్
దసరా శరన్నవరాత్రుల సందర్బంగా మాక్లూర్ కేంద్రం లో యువజనసంఘం నెలకొల్పిన వదుర్గామాత సన్నిదిలో,నరసింహుల సురేష్ శాస్త్రి దంపతులచే యజ్ఞం నిర్వహించారు. అనంతరం అష్టదిక్పాలకులకు బలిహరణ గావించారు. సాయంత్రం అమ్మవారికి భక్తులు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి దర్శించుకున్నారు. రాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నేడు సాయంత్రం శమివృక్షం పూజ,ఆశీర్వచనం ఉంటుందని సురేష్ శాస్త్రి తెలియజేశారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# నేడే విజయదశమి.. పాలపిట్టను ఎందుకు చూస్తారు?

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

నేడు విజయదశమి. దసరా పండుగను దేశవ్యాప్తంగా, ముఖ్యంగా మైసూరు, ఈశాన్య భారతం, తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకుంటారు. ఈ పండుగ వెనుక ఉన్న కథ చాలా విశిష్టమైనది. దేవదానవులు పాలసముద్రాన్ని మథించినప్పుడు అమృతం జనించిన శుభముహూర్త దినం ఈ విజయదశమి రోజేనని పురాణాలు చెబుతున్నాయి. శ్రవణ నక్షత్రంతో కలిసిన ఆశ్వయుజ శుద్ధ దశమికి "విజయా" అనే సంకేతం ఉంది. అందుకే దీన్ని "విజయదశమి" అని పిలుస్తారు. ఎలాంటి తిథి, వారమో, గ్రహబలమో చూడకుండా విజయదశమి నాడు ప్రారంభించిన పనిలో విజయమే తథ్యం అని శాస్త్రాలు పేర్కొన్నాయి. లిచతుర్వర్గ చింతామణిలి అనే గ్రంథంలోనూ ఆశ్వయుజ శుక్ల దశమి నాడు నక్షత్రోదయం కలిసే సమయమే విజయమని చెప్పబడింది. ఈ రోజున 'శమీపూజ' ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. శమీవృక్షం అంటే జమ్మిచెట్టు. అజ్ఞాతవాసంలో పాండవులు తమ ఆయుధాలను, వస్త్రాలను శమీవృక్షంపై దాచారు. అజ్ఞాతవాసం పూర్తయ్యాక అదే వృక్షాన్ని పూజించి తిరిగి ఆయుధాలను పొంది, అపరాజితాదేవి ఆశీస్సులతో కౌరవులపై విజయాన్ని సాధించారు. శ్రీరాముడు కూడా ఈ విజయదశమి రోజున అపరాజితాదేవిని పూజించి రావణుడిని సంహరించి విజయం సాధించాడు. తెలంగాణ ప్రాంతంలో శమీపూజ అనంతరం "పాలపిట్ట" దర్శనం ఆచారం విశేషంగా ఉంటుంది. విజయదశమి సాయంత్రం ప్రజలు జమ్మిచెట్టు వద్ద అపరాజితాదేవిని పూజించి,

**"శమీ శమయతే పాపం శమీ శత్రు నివారిణీ**
**అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ"**

అనే శ్లోకాన్ని స్మరిస్తూ చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఈ



సందర్భంగా చెట్టు కొమ్మలకు చీటీలు కట్టడం ఆనవాయితి. ఇలా చేస్తే అమ్మవారి కృపతో పాటు శనిదోష నివారణ కూడా కలుగుతుందని విశ్వాసం ఉంది. కొన్ని గ్రామాల్లో విజయదశమి రోజున గుమ్మడికాయలతో పాటు మేకలు, గొర్లను బలి ఇచ్చే సంప్రదాయమూ ఉంది. పాలపిట్ట కనిపించిన వెంటనే "పాలపాల" అంటూ చప్పట్లు కొడుతూ, పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకోవడం, బంగారం ఇచ్చిపుచ్చుకోవడం ఆనవాయితిగా కొనసాగుతోంది. తెలంగాణలో ఎంత పేదవారు అయినా కొత్త బట్టలు వేసుకుని దసరా రోజున దావత్ చేసుకుంటూ ఆనందంగా గడుపుతారు.

# సాధారణ పంచాయతీ ఎన్నికల కొరకు హెల్ప్ లైన్ ఏర్పాటు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- రాష్ట్రంలో జరుగుతున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ లో సమాచారం అందించవచ్చునని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చునన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల తహశీల్దార్ సతీష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని కేకే 1 సిఎస్పి సమీపంలో గల దుర్గ భవాని దేవాలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పదవ రోజైన బుధవారం అమ్మవారు మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనకు స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించి, ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింగ్ భవాని దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా వర్క్ షాప్ లో ఆయుధ పూజ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని దసరా పండుగ సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో ఏరియా వర్క్ షాప్ లో బుధవారం వర్క్ షాప్ లోని వాహనాలకు, పనిముట్లకు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరై, ముందుగా వర్క్ షాప్ లోని మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వర్క్ షాప్ లోని వాహనాలకు, పనిముట్లకు ఆయుధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, వర్క్ షాప్ లోని అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు, ఎలక్ట్రీషన్లు, ఫిట్టర్లు, వివిధ సెక్షన్ సంబంధించినటువంటి కార్మికులు రక్షణతో కూడిన పనిని చేయాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తికి అనుసంధానంగా పనిచేస్తూ, అన్ని విభాగాల కార్మికులు సరైన సమయానికి అన్ని ఎరక్షన్స్ చేసి. ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ డివైజిఎం ధూప్ సింగ్, ఏఐటియుసి నాయకులు భీమనాథుని సుదర్శన్, వర్క్ షాప్ అధికారులు, ఇంజనీర్లు సదానందం, నరేష్, శ్రీనివాస్, సత్య గౌడ్, ఏఐటియుసి నాయకులు పెద్దపల్లి బానయ్య, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, సిహెచ్పి శర్మ, పారిపల్లి రాజేశం, కొండ్రు వెంకటేశం, వర్క్ షాప్ కార్యాలయ విభాగం సిబ్బంది జాడి సంతోష్, రాజకుమార్, అన్ని సెక్షన్ల సూపర్వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలపై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి, హామీని అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో గత నెలలో విద్యార్థి సంఘాలు, విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు అనేక కార్యక్రమాలు చేపట్టడంతో, ప్రభుత్వం చర్చలు జరిపి, వారం రోజుల్లో 600 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని ఇప్పుడు ప్రభుత్వం మాట మార్చే పరిస్థితి కనబడుతోందని అనుమానం వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేసి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఫీజు బకాయిల విడుదల చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని, ఈ పోరాటంలో విద్యార్థులు ముందు ఉండాలని పిలుపునిచ్చారు.

# త్వరిత గతిన స్పందించిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్



బిక్కనూరు పట్టణ కేంద్రంలోని స్వయంభూ సిద్ధరామేశ్వర కమాన్ వద్ద కొన్ని రోజుల నుండి పని చేయకుండా ఉన్నటువంటి లైట్స్ ని అధికారులు మార్చడం జరిగింది. గత కొన్ని రోజులుగా కమాన్ వద్ద లైట్స్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన పంచాయతీ అధికారులు సత్వరమే స్పందించి రిపేరు చర్యలు తీసుకున్నారు. దసరా పండుగ పూట ప్రజలు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలి వెళ్తారు గనక వారికి ఇబ్బందులు కలగకూడదని పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని బాగు చేయించడం జరిగింది.

# వైభవంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డిగ్రామంలో బుధవారం దుర్గామాత ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మహిళలు భక్తులు దుర్గామాతకు కుం కుమ మార్చన పూజలు అమ్మవారికి ఓడిబియ్యం పోశారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో దేవిశరనవరాత్రోత్సవాల నిమజ్జనం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని




మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో నవరాత్రి ఉత్సవాల నిమజ్జనంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరేందర్ అధ్యక్షత వహించగా, వైరా సీఐ సాగర్ పాల్గొన్నారు. సీఐ సాగర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే నిమజ్జనం ప్రశాంత వాతావరణంలోనే జరగాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరూ నియమాలను ఉల్లంఘించరాదని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఎస్ఐ వీరేందర్ మాట్లాడుతూ రామకృష్ణపురం, అనంతసాగర్, పాతర్లపాడు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. అలజడులు సృష్టించే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

# బాకీ కార్డు.. కాంగ్రెస్‌కు ఉరితాడు

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎం ఎల్ఎ హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కాంగ్రెస్ 'బాకీ కా ర్డు' ఆ పార్టీకి ఉరితాడైతదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎం ఎల్ఎ హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలోని త న క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీ శ్రేణులతో క లిసి మంగళవారం కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..100 రో జుల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తామని చెప్పిన కాంగ్రెస్ స ర్కార్ 700 రోజులైనా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించా రు. రేవంత్ రెడ్డి అబద్ధపు మాటలతో పాలన కొనసాగి స్తూ సిఎం కుర్చీ విలువ తీశారని మండిపడ్డారు. ప్రతి గడపగడపకు ఈ కాంగ్రెస్ బాకీ కార్డును అందించి, ఆ పార్టీ మోసపూరిత పాలనపై ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త పథకాలు ప్రవేశపెట్టకుండా కెసిఆర్ పాలనలో అమలు చేసిన పథకాలను సైతం నిలిపి వేసిందని మండిపడ్డారు. అబద్ధపు హామీలను ఇచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. ప్రజలు ఇచ్చిన హామీలను అడుగుతారని రాహుల్ గాంధీ రాష్ట్రానికి రావడం లేదన్నారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ఎన్నికల ముందు అధికారం కోసం బాండ్ పేపర్లు రాసి ఇచ్చి పంచారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి లంరు బిందెల



కోసం వేట కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఇబ్బంది పడుతుంటే పట్టించుకోని సర్కార్ ఊరికో మద్యం దుకాణం పెడతామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలను తాగుబోతులుగా మార్చడమే లక్ష్యంగా ఈ సర్కార్ పెట్టుకుందని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కెసిఆర్ నియమించిన నియామక పత్రాలను మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. మార్పు.. మార్పు అని గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి ప్రజలను ఇబ్బందిలోకి నెట్టారని ఆరోపించారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్స్ ఇవ్వకపోవడంతో సగం కళాశాలలు జీతాలు, కిరాయిలు ఇవ్వలేక మూసివేసే పరిస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యశ్రీ నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో పేద ప్రజలకు వైద్య సేవలు బంద్ అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
02-10-2025


## ఫీట్స్ వచ్చినా.. స్టీరింగ్ వదలని ఆర్టీసీ డ్రైవర్

### ప్రయాణికులను కాపాడి ప్రశంసలు పొందిన ఘటన



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల గ్రామ సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం త్రుటిలో తప్పింది. బోనకల్ నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు అకస్మాత్తుగా ఫీట్స్ వచ్చింది. ఆ పరిస్థితుల్లోనూ ధైర్యం కోల్పోకుండా చాకచక్యంగా బస్సును రోడ్డు పక్కకు ఆపాడు. ప్రయాణికుల ప్రాణాలకు ఎలాంటి ముప్పు రాకుండా కాపాడిన డ్రైవర్‌ను అందరూ అభినందించారు. అనంతరం సహచరులు, ప్రయాణికులు అతడిని 108 అంబులెన్స్‌లో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రయాణికుల ప్రాణాల కోసం తన ప్రాణాన్నే పణంగా పెట్టిన ఆర్టీసీ డ్రైవర్ ధైర్యసాహసాలను స్థానికులు ప్రశంసలతో ముంచెత్తారు.

## మహిషాసుర మర్దిని అలంకారంలో దుర్గమ్మ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానము నందు కొనసాగుతున్న శరన్నవరాత్రులు 10 వ రోజు మహిషాసురమర్దినిఅలంకారంలో దుర్గమ్మ. పూజారి యోగేంద్ర చార్యులుపూజాకార్యక్రమంనిర్వహిస్తున్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి గుడి వద్ద మహా అన్నదాన ప్రసాదం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని






నాగులవంచ గ్రామంలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. అనేకమంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంబటి వెంకటేశ్వర్లు, మద్దినేని వెంకటేశ్వర్లు, ఆలస్యం బసవయ్య, మునుకుంట్ల సుబ్బారావు, ఆలస్యం శ్రీను, సిలువేరి సైదులు, ఇమ్మడి కాశయ్య, సామినేని అప్పారావు, ఆలస్యం రవి, అనగాని రామారావు, అమరబోయిన పుల్లయ్య, తాత మోహన్ రావు, తాత వెంకట, వంశీ, మురుకుట్ల లాలు, గుడ్ల సాయి గణేష్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కందిమల్ల రామారావు, రామయ్య, కందిమల్ల ఎల్లయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన మహిళా భక్తులు, స్వాములకు కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## పోస్ట్ ఆఫీస్‌లో పూజలు నిర్వహించిన సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్



బిక్కనూరు పట్టణ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ లో అందరు సిబ్బంది కలిసి విజయదశమి వేడుకలు నిర్వహించడం జరిగింది అలాగే శాస్త్రోక్తంగా విజయదశమి ఆయుధ పూజ నిర్వహించి సిబ్బందితోపాటు పలువురు గ్రామ ప్రజలు ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వినూత్నంగా ఆలోచన చేసి పోస్ట్ ఆఫీస్ లో విజయదశమి పూజలు నిర్వహించడం చాలా కొత్తగా అనిపించిందని ఇలా నిర్వహించడం చాలా బాగుందని ప్రజలు ఆపోయారు. అలాగే పోస్ట్ ఆఫీస్ ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలు గురించి అధికారులు ప్రజలకు తెలియజేశారు.

## నేడు కొండారెడ్డిపల్లికి సీఎం రేవంత్‌రెడ్డి

### ఏర్పాట్లు చేసిన అధికారులు

వంగూరు : విజయదశమిని పురస్కరించుకొని సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి గురువారం తన స్వగ్రామమైన మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లికి వస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అడిషనల్ కలెక్టర్ అమరేందర్, జిల్లా ఎస్పీ గైకాట్ వైభవ్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి బుధవారం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్నం ఒంటి గంటకు కొండారెడ్డిపల్లి గ్రామానికి రానున్నారు. సాయంత్రం 6 గంటలకు గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టుకు వెళ్తారు. అక్కడి నుంచి నేరుగా గ్రామం లో ఏర్పాటు చేసిన స్టేజి వద్దకు చేరుకొని కాసేపు గ్రామస్తులతో మాట్లాడతారు.

## గంజాయి సేవిస్తూ ఇద్దరు యువకులు అరెస్ట్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు.ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామం శివారులోని బాసర రోడ్డులో నిర్వహించిన పెట్రోలింగ్‌లో ఈ సంఘటన జరిగింది. నిందితుల నుంచి రెండు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుక ున్నారు. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జాన్కంపేట గ్రామం నుండి నవీపేటకు వెళ్లే దారిలో, రైల్వే గేటు దాటిన తర్వాత ఉన్న ఒక వెంచర్లో ఇద్దరు యువకులు గంజాయి తాగుతున్నారనే విశ్వసనీయ సమాచారం ఎడపల్లి పోలీసులకు అందింది.వెంటనే స్పందించిన పోలీసు బృందం ఆ ప్రాంతానికి చేరుకుంది. పోలీసు లను చూసిన ఆ ఇద్దరు యువకులు పారిపోవడానికి ప్రయత్నించారు.అయితే, అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు.అరెస్టయిన యువకులు జాన్కంపేట గ్రామానికి చెందినవారుగా గుర్తించారు.నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించిన తర్వాత, వారికి డ్రగ్ డిటెక్షన్ పరికరంతో మూత్ర పరీక్ష నిర్వహించారు.ఈ పరీక్షలో వారు గంజాయి సేవించినట్లు పాజిటివ్ నివేదిక వచ్చింది.గంజాయి కొనుగోలు చేయడానికి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లతో సహా నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు.తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఉన్నతాధికారులను కోరినట్లు వారు వెల్లడించారు.యువత డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## దుర్గదేవీ కృపాతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండలి

### మండపాలల్లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



దేవి నవరాత్రుల సందర్భంగా చివరి రోజు బుదవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతల్లో ప్రతిష్టించిన దుర్గామాత మండపాలతో పాటు మావల, వాఘాపూర్, బట్టి సావర్గం, దుబ్బగూడ లో ప్రతిష్టించిన దేవీ మండపాలను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవి అసిసులతో జిల్లా ప్రజలు, అన్నీరంగలలో విజయం సాధించి సుభిక్షంగా ఉండలని ఆకక్షించారు. పలు మండపల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో అయాన పాల్గొన్నారు. జిల్లా కేంద్ర ంతో పాటు చు ట్టుపక్కల గ్రామాల్లో ఏర్పాటు చేసిన దేవి మండపాలల్లో అన్నదానం కోసం బోరంచు శ్రీకాంత్ రెడ్డి భారీ విరాలు అందించి తన భక్తి స్వభావాన్ని చాటుకున్నారు.సందర్భబంగా జిల్లా ప్రజలకు బోరంచు ప్రత్యేక దసరా ,విజయదశమి శుభకాంక్షలు తేలిపారు.

## నేడు ఇద్దరు యుగపురుషుల జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/భిక్కనూర్

జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాలబహదూర్ శాస్త్రి జయంతులు నేడు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. వారి ఆలోచనలు, ఆదర్శాలు ఈరోజు కూడా ప్రపంచానికి దిక్సూచిగా నిలుస్తున్నాయి. గాంధీజీని బాపూజీగా, గాంధీ తాతగా ముద్దుగా పిలుస్తారు. ఆయన రాసిన సత్యశోధన ప్రయోగాలు (My Experiments with Truth) అనే గ్రంథం ప్రపంచంలోనే విశిష్టమైన ఆత్మకథగా గుర్తింపు పొందింది. "అహింసా పరమో ధర్మః" అనే ఆయన బోధన ఈరోజు కూడా సమాజానికి అవసరమైన మార్గదర్శకం. రక్తం రాల్చకుండా స్వాతంత్ర్యాన్ని సాధించిన ఆయన జీవితం ఒక పాఠశాల వంటిది. గాంధీ పేరు నోబెల్ శాంతి బహుమతికి ఐదు సార్లు ప్రతిపాదితమైంది. అయినా ఆయనకు అది దక్కకపోవడంతో, భారత ప్రభుత్వం ఆయన పేరు మీదే గాంధీ శాంతి పురస్కారాన్ని ప్రారంభించింది. లాలబహదూర్ శాస్త్రి అత్యంత సరళమైన జీవితం గడిపారు. నిజాయితీ, నిబద్ధతలకు ప్రతిరూపంగా నిలిచారు. ప్రధానమంత్రి అయినా ఆయన జీవనశైలి సాధారణమే. జై జవాన్ – జై కిసాన్‌లినినాదం ఇచ్చి దేశానికి రైతు, సైనికుడి ప్రాముఖ్యతను గుర్తు చేశారు. తాష్కెంట్ ఒప్పందం తర్వాత ఆయన అకాల మరణం దేశాన్ని కన్నీటి మునిగేలా చేసింది. గాంధీ –శాస్త్రి జయంతులను పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో జయంతి వేడుకలు జరుగుతున్నాయి. పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పిస్తున్నారు.





## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి

దసరా పండుగ (విజయదశమి) సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా పాలనాధికారి రాజర్షి షా బుదవారం శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శు భసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమని కలెక్టర్ ఆన్నారు.జిల్లా ప్రజలందరు సుఖసంతోషాలతో , ఆనందంగా ఈ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దసరా శుభకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి




ప్రజలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దసరా శు భకాంక్షలు తేలిపారు. బుదవారం మధ్యాహ్నం స్థానిక ఆదిలాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ,పోలీసు సిబ్బందికి రేపటి దసరా శు భాకాంక్షలు తేలిపారు. దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. బుద వారం నిర్వహించే దుర్గా నవరాత్రి నిమర్జన ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్లో పరిధిలో దాదాపు 80 దుర్గా దేవి నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నట్లు ఎస్పీ వెళ్ళడించారు.200 మంది సిబ్బందితో జిల్లా పోలీస్ యంత్రాంగం 9 సెక్టార్లు, నాలుగు క్లస్టర్ విభజించి సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఉత్సవాలలో 30 మంది మహిళా పోలీసు సిబ్బందిచే, పటిష్టమైన షీ టీం బృందం చే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చును అని సూచించారు. ముఖ్యంగా నవరాత్రి నిమర్జనం ఉ త్సవాలలో డీజే లకు అనుమతులు లేవని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి,పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ప్రేమ్ కుమార్, ప్రణయ్, కర్ర స్వామి, అంజమ్మ, పద్మ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చెసిన పులిమడుగు సర్పంచు అభ్యర్థి సుజాత

టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ఉట్నూర్



మండలంలోని అందోలీ గ్రామంలో దుర్గాదేవికి బుదవారం పులిమడుగు గ్రామ పంచాయతీ సర్ప ంచ్ అభ్యర్థి చవాన్ సుజాత శ్యామ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాలు సుభిక్షంగా ఉండాలని కొరుకున్నారు.అమె వెంట బాబా టైగర్ చవాన్ మాజీ ఉప సర్పంచ్ బాలాజీ ,ప్రదీప్, పుండలిక్ ,తదితరులు ఉన్నారు.

## పలు దుర్గామాత మండపాలను దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్




నెరడిగొండ మండలంలోని తన స్వగ్రామం రాజురా గ్రామంలో బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వాం కిడి, చిన్న రాజురా గ్రామాల్లో గల దుర్గామాత మండపాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలు అమ్మ వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.

## బోరంచు శ్రీకాంత్ రెడ్డిని సన్మానించిన మహిళలు

టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు దుర్గాదేవి మండపలలో నీ మహిళాలు ప్రత్యేకంగా శాలువతో ఘనంగా సన్మానించారు. బతుకమ్మ , దేవి నవరాత్రుల సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి చేసిన సహాయానికి మహిళాలు ప్రత్యేక కృతజ్ఞతలు తేలిపారు.



TIMES OF VARTHA (02-10-2025)_times of varha main (13-2).qxd 10/2/2025 6:36 AM Page 6



# భువనగిరి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- విజయదశమి రోజున పాలపిట్టను చూడటం విజయం, అదృష్టం, మనశ్శాంతికి సంకేతం
- నియోజకవర్గ ప్రజలందరి జీవితాలలో శాంతి ఆనందం సౌభాగ్యం కలగాలని కోరుకున్న ఎమ్మెల్యే
- దసరా పండుగను శాంతియుత వాతావరణంలో అందరు జరుపుకోవాలి
- కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పిలుపు





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

చెడుపై శ్రీరామచంద్రుడి విజయాన్ని గుర్తు చేసుకుంటూ నియోజకవర్గ ప్రజలందరూ విజయదశమిని అహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. భక్తి శ్రద్దలతో ప్రజలందరూ నిర్వహించుకునే పండుగలలో ముఖ్యమైన పండుగ విజయదశమి దసరా పండుగ అని అన్నారు. దసరా పండుగ పర్వదినం రోజున జమ్మి చెట్టును పూజ చేసిన తనంతరం పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణలో అనవాయితీ.రావణాసురుడితో యుద్ధానికి వెళ్లే ముందు శ్రీరామచంద్రుడు పాలపిట్టలు చూసినట్లు పురాణాలు చెబుతున్నాయి.పాలపిట్టను దసరా రోజున చూడటంతో మనశ్శాంతిని కలిగిస్తుందని జీవితంలో విజయానికి మార్గంలోని అడ్డంకులను తొలగిస్తుందని పురాణాలు చెబుతున్నాయని వివరించారు.దేవి నవరాత్రుల తదనంతరం దుర్గామాత మహిషాసురుడిని బదించిన విజయానికి సూచికగా విజయదశమి రోజున దసరా పండుగ నిర్వహించుకుని గుర్తు చేసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పండుగ ప్రధానంగా దేవీ నవరాత్రులుగా శక్తి ఆరాధనకు ప్రాముఖ్యతనిస్తుందని కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ రోజున ప్రజలు ఏ పనిని ప్రారంభించిన వారికి విజయం సిద్ధిస్తుందని, ప్రజల ఇష్టాఇష్టాలపై విజయం సాధించడానికి సూచిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ పండుగ రావణ సంహారం దుర్గమాత మహిషాసురమర్ధనిగా రూపాం తరం చెంది, రాక్షసుల సంభవించడానికి సూచిస్తుందని ఆయన వివరించారు.ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్య తెచ్చే పండుగ అని శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ విజయదశమి పండుగని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా ముఖ్యంగా తెలంగాణ పల్లెల్లో ప్రతి అమావాస్యకి స్త్రీలు పట్టు వితాంబరాలు ధరించడం అనావాయితి, విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణాసురునిపై విజయం సాధించి సందర్భంగా పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి చూస్తున్నారు ఈ సందర్భంగా రావణ వధ జమ్మి ఆకుల పూజ చేయటం రివాజుగా మారింది జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడినే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా జరుపుకునే పండుగ విజయదశమి దసరా పండుగ అని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. దసరా పండుగ నియోజకవర్గంలోని ప్రజలందరికీ జీవితాలలో విజయాలు సమకూర్చాలని వారు చేపట్టే ప్రతి పనిలో సఫలీకృతులు కావాలని, దుర్గామాత అనుగ్రహం ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని, వారందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు.

# బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

## బిసిలకు నలబై రెండు శాతం రిజర్వేషన్లు అడ్డుకోవద్దు

### మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి



హైదరాబాద్: బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించ లేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్సి, ఎస్టిల రిజర్వేషన్లకు ఎటు-వంటి నష్టం జరగదని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ- వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు- పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బిసిలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు

# యాదాద్రి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## కలెక్టర్ హనుమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



హిందువులు నిర్వహించుకునే పండుగలలో దసరా ముఖ్యమైన పండుగ. అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి అశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులను భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన తదనంతరం పదవరోజు నిర్వహించే విజయదశమి దసరా పండుగను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుభాకాంక్షలు తెలియ చేస్తున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యక్రమం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. దుర్గామాత అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని అమ్మవారి కరుణాకటాక్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలాషించారు.

# 13 నుంచి ప్రయివేటు కాలేజీల నిరవధిక సమ్మె



## తరగతుల బంద్ పాటిస్తాం

### ఫీజు బకాయిలు రూ.వెయ్యి కోట్లు 12 నాటికి విడుదల చేయాలి

హైదరాబాద్ : 'రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.పది వేల కోట్లున్నాయి. వాటిలో టోకెన్లు ఇచ్చిన నిధులు రూ.1,200 కోట్ల వరకు ఉన్నాయి. దసరా నాటికి రూ.600 కోట్లు, మిగిలిన రూ.600 కోట్లు దీపావళి నాటికి ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. బుధవారం రూ.200 కోట్లు మాత్రమే కాలేజీ యాజామాన్యాలకు ప్రభుత్వం విడుదల చేసింది. దసరాకు ఇస్తామన్న రూ.400 కోట్లు, దీపావళి నాటికి ఇస్తామన్న రూ.600 కోట్లు కలిపి రూ.వెయ్యి కోట్లు ఈనెల 12వ తేదీ నాటికి విడుదల చేయాలి. లేదంటే ఈనెల 13 నుంచి రాష్ట్రంలోని ప్రయి వేటు ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు నిరవధిక సమ్మె చేపడతాం. తరగతుల బంద్ పాటిస్తాం'అని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య (ఫాతి) చైర్మెన్ నిమ్మటూరి రమేష్‌బాబు ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం దసరా నాటికి రూ.600 కోట్లు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు అత్యవసర సమావేశాన్ని బుధవారం నిర్వహించాయి. అనంతరం ఫాతి చైర్మెన్ నిమ్మటూరి రమేష్‌బాబు, సెక్రెటరీ జనరల్ రవికుమార్ మీడియాతో మాట్లాడు తూ రూ.200 కోట్లే విడుదల చేసినందుకు బాధ ఉన్నా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. మిగిలిన రూ.వెయ్యి కోట్లు ఎప్పుడిస్తారో, ఎలా చెల్లిస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 13 నుంచి 18 వరకు ఫాతి ఆధ్వర్యంలో వారంరోజులపాటు నిరసన, సత్యాగ్రహ దీక్షలను చేపడతామని వివరించారు. అవసరమైతే చలో హైదరాబాద్, రాస్తారోకోలు నిర్వహి స్తామన్నారు. ఒక్కో జిల్లాలో ఒక్కో రూపంలో విద్యార్థు లు, తల్లిదండ్రులతో కలిసి నిరసన కార్యక్రమాలుం టాయని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ బాధ్యతలను నిర్వహిస్తున్నందున ఇక నుంచి తమ చర్చలన్నీ సీఎం కార్యాలయంతోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఈనెల 13 నుంచి 18లోపు ముఖ్యమంత్రి వీలును బట్టి సమావేశాన్ని నిర్వ హిస్తామనీ, రాష్ట్రంలోని 2,500 కాలేజీ యాజమాన్యాలు హాజరవు తాయని వివరించారు. 2023-24 విద్యా సంవత్సరం బకాయిల్లో 50 శాతం విడుదల చేశా మంటూ ప్రభుత్వం చెప్తోందన్నారు.

# వాగు దాటేందుకు యత్నం

## కొట్టుకుపోయిన బైకు..ఒడ్డున పడ్డ వ్యక్తి

వరంగల్: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షాల వల్ల మహాముత్తారం మండలం ములుగుపల్లి-అంశపూర్ గ్రామాల మధ్య వాగు ఉధృతి పెరిగింది. ద్విచక్ర వాహనంపై ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించిన రాజు అనే వ్యక్తి బైక్‌తో పాటు- కొట్టు-కుపోయాడు. ఈత రావడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వరదల నేపథ్యంలో ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇదిలావుంటే తెలంగాణ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో రానున్న రెండు, మూడు గంటల్లో 40కి.మీ కంటే తక్కువ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు ఆదిలాబాద్, హనుమకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, కామారెడ్డి, కుమురంభీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# బిసి రిజర్వేషన్లపై జివో

## హైకోర్టులో విచారణ

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ జీవో పై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు . అయితే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున వర్చువల్‌గా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 286 కింద 50శాతం మించరాదని పిటిషనర్స్ వాదించారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని న్యాయవాది మయూర్ రెడ్డి గుర్తుచేశారు. కాగా, అసెంబ్లీలో బీసీ బిల్ కోసం తీర్మానం చేశామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గవర్నర్ దగ్గర బిల్ పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ తీర్మానం ఫైనల్ చేసిందని.. అసెంబ్లీకి ఆ అధికారం ఉందని ఏజీ ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అవసరం లేదని ఏజీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏజీకి 15 నిమిషాలు సమయం ఇచ్చింది హైకోర్టు. ప్రభుత్వం నిర్ణయం చెప్పాలని ఆదేశించింది. అక్టోబర్ 8వ తేదీ వరకు ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చిన మెరిట్ ప్రకారం కేసు విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

# మాతృత్వంపై అవగాహన

## మహిళా కమిషన్ఆధ్వర్యంలో కార్యక్రమం

హైదరాబాద్ మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద అధ్యక్షతన బుద్ధభవన్‌లో 'మాతృత్వం మరియు ఆరోగ్యం' పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ కార్యదర్శి మాట్లాడుతూ మాతృత్వం, మహిళల ఆరోగ్యం, అలాగే మహిళా కమిషన్ అందిస్తున్న సేవల గురించి వివరించారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ,నేరెళ్ళ శారద మేడమ్ గారు బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతను, మహిళల ఆరోగ్యం పట్ల తీసోకోవాల్సిన జాగ్రత్తలు మహిళలకు తెలియజేశారు. హైడ్రా కమిషనర్, రంగనాథ్ మాతృత్వంలో ఆహారపు అలవాట్లు-, సమతుల ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు బతుకమ్మ పండగ ప్రకృతికి దగర చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు , అంగన్వాడీ టీ-చర్స్, బుద్ధ భవన్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు అందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నరూ. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద, హైడ్రా కమిషనర్ రంగనాథ్ , హైడ్రా ఎస్పీ అడ్మిన్ , కమిషన్ సెక్రటరీ గారు పద్మజ రమణ మరియు అంగన్వాడీ టీ-చర్స్,వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# దసరా తరువాత బిసి గర్జన..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిసి రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చేసిన కృషి, పడిన తపన గురించి బిసిలకు వివరించేందుకు దసరా పండుగ త ర్వాత 'బిసి గర్జన' పేరిట భారీ బహిరంగ సభ ని ర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. బుధవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మ హేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామితో సమావేశమయ్యా రు. స్థానిక ఎన్నికల్లో వంద శాతం స్థానాలను కై వసం చేసుకోవాలని మంత్రులకు, పార్టీ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. జెడ్‌పిటిసి అభ్యర్థుల జాబితాను ఈ నెల ఏడవ తేదీన ప్రకటించే విధంగా కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. బిసి రిజర్వేషన్లపై కోర్టులో దాఖలైన కేసు, ఈ నెల ఎనిమిదిన విచారణ, ఈ కేసులో పార్టీ బిసి నేతలతో ఇం ప్లీడ్ పిటిషన్ దాఖలు చేయించడం, జడ్‌పిటిసి పదవులకు పోటీ %ూశ్రీంశీ =ఘుం% - కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు చేయాలనుకుంటున్న ఆశావాహులతో జాబితా సిద్ధం చేసుకోవడం ముఖ్యంగా బిసిల కోసం తాము పడిన కష్టాన్ని, తీసుకున్న చర్యల గురించి బిసిల్లోకి మరింతగా తీసుకెళ్ళాల్సిన అంశంపైనా వారు చర్చించారు. బిసిల సంక్షేమం, అభివృద్ధితో పాటు వారు రాజకీయంగా పైకి ఎదగాలన్న లక్షంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇందులో భాగంగా బీసీ గర్జన పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కూడా ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ విషయంపై బిసి మంత్రులు, ఎమ్మెల్యేలతో మరోసారి ప్రత్యేకంగా సమావేశమై బహిరంగ సభను ఎక్కడ నిర్వహించాలి ?, ఏ తేదీన నిర్వహించాలి ? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనసభ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన మేరకు రిజర్వేషన్లు కల్పించిన అంశంపై తిరిగి కామారెడ్డిలో బహిరంగ సభ నిర్వహించాలని అనుకున్నప్పటికీ భారీ వర్షాల కారణంగా వాయిదా వేసిన



అంశం కూడా చర్చకు వచ్చింది. బీసీ గర్జనను కామారెడ్డిలోనే నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అయినట్టు తెలిసింది. ఈ అంశంపై అందరితో చర్చించాకే తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
02-10-2025


## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

### అయినా అధ్యయనం చేస్తున్నాం: విదేశాంగశాఖ




న్యూఢిల్లీ,సెప్టెంబర్201 : హెచ్-1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు- ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు- సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, సున్నిత అంశాలపై విధాన నిర్ణేతలు ఆచితూచి అడుగులు వేయాలని సూచించింది.

## గవర్నర్ బతుకమ్మ శుభాకాంక్షలు

హైదరాబాద్,సెప్టెంబర్21 : బతుకమ్మ పండగ నేపథ్యంలో ఆడబిడ్డలందరికీ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శుభాకాంక్షలు తెలిపారు. గౌరీమాత అందరికీ ఆయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని బతుకమ్మను భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రార్థించారు. ప్రజలకు పూల పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రపంచ సంస్కృతీ, సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తుచేసుకున్నారు.

## సైబర్ మోసంలో విశ్రాంత వైద్యుడు

బాపట్ల,సెప్టెంబర్20 : బాపట్ల జిల్లా చీరాల పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ మోసం జరిగింది. విశ్రాంత వైద్యుడి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.10 కోట్లు- కాజేసిన ఘటన కలకలం రేపింది. చీరాలకు చెందిన ఓ విశ్రాంత వైద్యుడికి ఫోన్ చేసిన సైబర్ కేటుగాళ్లు.. మనీలాండరింగ్‌కు పాల్పడ్డావంటూ బెదిరించారు. డబ్బులు పంపిస్తే తిరిగి ఖాతాలో జమచేస్తామని చెప్పారు. నిజమేనని నమ్మిన విశ్రాంత వైద్యుడు.. పలు దఫాలుగా రూ.1.10 కోట్లు- పంపించాడు. ఆ తర్వాత నగదు తన ఖాతాలో జమకాకపోవడం, ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు- ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు.

## విద్యావైద్య రంగాలను నిర్లక్ష్యం

### జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి

అమరావతి,సెప్టెంబర్20 : వైకాపా హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చినట్లు జగన్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధమని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. ఐదేళ్లకాలంలో విద్యవైద్యరంగాలను పూర్తగా నిరల్క్ష్యం చేశారని మండిపడ్డారు. ఆయన హయాంలో రాష్ట్ర ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని చెప్పారు. రూ.1,451 కోట్లు- పూర్తి గా కేంద్ర నిధులే అని.. రాష్ట్రం వాటా సున్నా అని పేర్కొన్నారు. పులి వెందుల సహా పలు కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతుల రద్దుకు జగన్ వైఫల్యమే కారణమన్నారు. తెదేపా పాలనలో మొత్తం 28 మెడికల్ కళాశాలలు స్థాపించాం. మా పార్టీ హయంలోనే నిమ్స్, స్విమ్స్, ఎయి మ్స్, జినోమ్ వ్యాలీ, మెడ్-టె-క్ సిటీ- వంటి సూపర్ స్పెషాలిటీ- సంస్థలు ఏర్పాటు- చేశాం. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ, ప్రతి కుటు-ంబానికి ఆరోగ్య బీమా సీఎం చంద్రబాబు సంకల్పం. పీపీపీ మోడల్‌లో అధునాతన వైద్య సదుపాయాలు కల్పిస్తామని సంధ్యారాణి అన్నారు.

## రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

హైదరాబాద్, సెప్టెంబర్-21(ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) : పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కార్ఖానా, మచ్చ బొల్లారం వాసులుగా గుర్తించారు. గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది.

## చెత్త నిర్మూలన లక్ష్యం కావాలి : డివిబి స్వామి

ఒంగోలు,సెప్టెంబర్20 : పల్లె సీమల్లో పచ్చదనం పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. ప్రజలు స్వచ్ఛతకు ముందుకు రావాలని అన్నారు. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమని అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ చెత్త పన్ను వేసి ప్రజలను వేధిస్తే.. సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం, ప్రతి కుటుంబ సాధికారత ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు

హైదరాబాద్, సెప్టెంబర్-21(ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) : యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలో చనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడు తూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ-పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు



సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.

## దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

### దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం

హైదరాబాద్, సెప్టెంబర్-21(ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) : దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు



585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, దిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనిఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## భారీ వర్షాలతో నలుగురు మృత్యువాత

- నాలుగు కుటుంబాలకు మంత్రి పరామర్శ
- ఒక్కో కుటుంబానికి 4లక్షల పరిహారం అందచేత

రాయచోటి,సెప్టెంబర్20 : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నలుగురు మృత్యువాత పడిన కుటుంబాలను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కులను మంత్రి అందజేశారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నాలుగు కుటు-ంబాలకు మంత్రి రూ.4 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్‌తో కలిసి మంత్రి పరామర్శించారు. శుక్రవారం రాత్రి వరదనీటిలో కొట్టు-కుపోయి షేక్ ముని, ఇలియాస్, గణేష్ అనే వ్యక్తులు మృతి చెందారు. నిన్న రాత్రి గల్లంతైన బాలిక యామిని మృతదేహాన్ని ఇవాళ ఉదయం గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని మాండవ్య నదిలో ఉన్న మురుగు కాలువలో బాలిక మృతదేహం లభ్యమైంది. నాలుగు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాయచోటిలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలు రావడంతోనే



ప్రమాదాలు చోటు-చేసుకున్నాయని మంత్రి తెలిపారు. మురుగు కాలువల్లో కొట్టు-కుపోయి నలుగురు మృతి చెందడం కలచివేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత 30 ఏళ్లలో రాయచోటిలో ఇంతటి భారీ వర్షం ఎన్నడూ చూడలేదన్నారు.

# ట్రంప్‌తో దోస్తీ చేసి సాధించిందేమిటి

### వీసా రుసుమలు పిడుగుపై ఓవైసీ విమర్శలు

హైదరాబాద్
హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సం తకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారం స్పం దించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశ వ్యాప్తంగా ప్రకం పనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదా రులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటని ప్రశ్నించారు.



## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి : సీతక్క

హైదరాబాద్, సెప్టెంబర్-21(ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) : భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను



అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్20 : మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు-యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# నాలుగుసార్లు మృత్యు ముఖం నుంచి బయటపడ్డా

## కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి



'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

# మిరాయ్‌లో వైబ్ ఉంది పాట జోడింపు

యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించిన సైన్స్-ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'మిరాయ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన అన్ని చోట్ల మంచి కలెక్షన్లు రాబడుతూ, తేజ సజ్జ కెరీర్‌లో మరో హైయెస్ట్ గ్రాసర్ గా నిలిచింది. అయితే, సినిమా విడుదల రోజున ప్రేక్షకులు ఓ విషయంలో తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రీ రిలీజ్ ప్రమోషన్లలో సెన్సేషన్‌గా మారిన 'వైబ్ ఉంది' అనే పాట, చిత్రంలో ఎక్కడా కనిపించక పోవడం ఆ నిరాశకు కారణమైంది. యూత్‌లో దూసుకుపోయిన ఈ పాటను థియేటర్లో చూసేందుకు వచ్చినవారికి అది కనిపించకపోవడం కొంత డిజప్పాయింట్ చేసింది. చివరికి ప్రేక్షకుల డిమాండ్‌కు తలొగ్గిన చిత్రబృందం, సెప్టెంబర్ 23 నుండి 'వైబ్ ఉంది' పాటను సినిమాలో ప్రత్యేకంగా కలిపి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు- అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ పాటను స్క్రీన్ మీద చూడాలని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు. ఈ పాట థియేటర్లలో ప్రదర్శించ బోతున్నట్టు- తెలిసిన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ ఇప్పటికే వంద కోట్ల వసూళ్లు క్రాస్ చేయగా, రానున్న రోజులలో మరిన్ని రికార్డులు సాధించనుందని అంటున్నారు.




# పవన్, చిరు కాంబోలో మూవీ

## రామ్‌గోపాల్ వర్మ ఆసక్తిక పోస్ట్



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన తాజా పోస్ట్‌తో మెగా అభిమానులను ఆకర్షించారు. చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై సెప్టెంబర్ 22కు 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్ట్‌ను రీషేర్ చేసిన రామ్‌గోపాల్ వర్మ.. చిరు, పవన్ కలిసి సినిమా తీయాలని కోరారు.మీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ మెగా పవర్ జోష్ నింపినట్లు అవుతుంది. ఆ చిత్రం ఈ శతాబ్దంలోనే మెగా పవర్ సినిమా అవుతుందని రామ్‌గోపాల్ వర్మ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఈ సినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందని నెటిజన్లు వారి అభిప్రాయాలను కామెంట్స్ చేస్తున్నారు. ఇక చిరు నటించిన తొలి సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అన్నయ్యపై పవన్ కల్యాణ్ అభిమానం చాటారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచే సుకున్నారు. చిరంజీవి పుట్టకతోనే యోధుడని పేర్కొన్నారు. ఆయనకు రి-టైర్మెంట్ ఉండదని ప్రశంసలు కురిపించారు. పవన్ పోస్ట్‌కు స్పందించిన చిరు.. ఆ మాటలు తనను పాత రోజులకు తీసుకెళ్లాయని తెలిపారు.

# తల్లికి వందనపై మండలిలో వాడీవేడి చర్చ

## కొందరికే ఇస్తూ..అబద్దాలుచెబుతున్నారు
## సర్కార్ తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స
## అందరికీ ఇస్తున్నామని..ఫీజు బకాయిలపై చర్చకు సిద్దం
## మండలిలో విపక్ష సభ్యుల ప్రశ్నలకు లోకేవ్ సమాధానం
## హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా
## వైకాపా వాకౌట్

అమరావతి: తల్లికి వందనం పథకంపై వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి నారా లోకేష్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మంగళవారం శాసనమండలి సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా తల్లికి వందనం లబ్ధిదారులు ఎంతమంది అంటూ శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమ్మఒడి రాలేదు తల్లికి వందనం వస్తోందంటూ వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరిట కొందరికే పథకాన్ని పరిమితం చేశారని విమర్శించారు. తల్లికి వందనం కింద కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ రూ.15వేలు ఇస్తోందని లోకేశ్ వివరించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్లకు తల్లికి వందనం వర్తించట్లేదని మండలి ఛైర్మన్ అడిగారు. అందరికీ వర్తించేలా జీవో లేదా మెమో ఉందా అని మంత్రిని ప్రశ్నించారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం వర్తించేలా జీవో ఉందంటూ జీవోలోని అంశాన్ని ఛైర్మన్‌కు చదివి వినించారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తమకూ వర్తింపచేయాలనే వినతి ప్రభుత్వ పరిశీలనలో ఉందని.. చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంత్రిగా అన్ని అంశాలు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వైకాపా హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందిగాక.. మాపై విమర్శలా? అని వైకాపా సభ్యులను లోకేశ్ నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ ఏడాది ఎంత బకాయి పెట్టారో అందరికీ తెలుసన్నారు. సభలో తాను పరుష వ్యాఖ్యలు చేసినట్లు- బొత్స చేసిన విమర్శలు అవాస్తవమన్నారు. అలా తాను ఏం మాట్లాడానో చెప్పాలన్నారు. బొత్స సీనియార్టీని గౌరవిస్తానని.. తప్పుడు ప్రచారం చేయొద్దని లోకేశ్ హితవు పలికారు. శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... శాసన మండలిలో మాత్రం ప్రభుత్వాన్ని నిలదీస్తోంది.. దీంతో, మండలిలో కూటమి వర్సెస్ వైసీపీగా మారింది పరిస్థితి.. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. సమాజంలో మార్పు రావాలంటే నైతిక విలువలు పెంపొందాలి అన్నారు.. ప్రభుత్వం చాగంటి కోటేశ్వరరావు సలహాదారుగా పెట్టుకున్నాం.. ఆయన రాసిన పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు అందిస్తున్నాం.. ఆయన ఒక్క రూపాయి జీతం, ఇతర సౌకర్యాలు ఏమీ తీసుకోకుండా పనిచేస్తున్నారని వెల్లడించారు.. ఎస్సీ, బీసీ విద్యార్థులకు విడిగా క్లాసులు పెట్టామన్న సమాచారం ఉంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం అన్నారు మంత్రి లోకేష్.. అయితే, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలకు పొంతన లేదని విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై ప్రశ్న అడిగాం.. ఫీజుల నియంత్రణ కోసం కమిటీ- వేస్తున్నామా? లేదా? అని అడిగాం.. ఆర్టీఈ యాక్ట్ గురించి తీసుకున్న చర్యలేంటి అని ప్రశ్నించారు బొత్స.. అయితే, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు. ప్రభుత్వం 50 వేల మంది పిల్లలకు ఆర్టీఈ ప్రకారం విద్యను అందించాం అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.. శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ తిరస్కరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై వైఎస్సార్‌సీపీ చర్చకు పట్టుబట్టింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మంత్రి నారా లోకేష్ అబద్ధపు వ్యాఖ్యలను ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. మేం బకాయి పెట్టినట్లు- లోకేష్ చేస్తున్న వ్యాఖ్యలు అవాస్తవం అని బొత్స మండిపడ్డారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌కు మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాగ్వివాదం జరిగింది. సభలో సీనియర్, జూనియర్ అనే తేడాలు ఉండవు. ఎవరైనా సభా మర్యాదలు పాటించాలి. కొన్ని పరుష పదాలు వాడకూడదు.. కొన్ని నేర్చుకోండి. మంత్రి లోకేష్ చెప్పినట్లుగా మేం బకాయిలు పెట్టామన్నది అవాస్తవం. చర్చకు రండి మేము సిద్ధంగా ఉన్నాం. సభను తప్పుదోవ పట్టించి ప్రజలు మధ్య పెడితే కుదరదని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో అవుట్ సోర్సింగ్ వర్కర్లకు పథకం అమలు అయ్యింది.. వారికి ఇప్పుడు నిలిపివేశారు.. వారికి అమలు చేసే అవకాశం ఉందా? అంటూ మండలి ఛైర్మన్ మోషేన్ రాజు.. మంత్రి లోకేష్‌ను అడిగారు మున్సిపాలిటీల్లో పనిచేసే వర్కర్స్ జీతాలు 12 వేలు.. రూరల్ ప్రాంతంలో 10 వేల కంటే తక్కువ ఉన్నవారికి పథకం వర్తిస్తుందని మంత్రి లోకేష్. సమాధానమిచ్చారు. మున్సిపాలిటీలో 18 వేలు వేతనం ఉంది.. మీరు 12 వేలు నిబంధన పెడితే పథకం ఏ విధంగా వాళ్లకు అందుతుందంటూ మండలి ఛైర్మన్ ప్రశ్నించారు. దీంతో పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లికి వందనంపై చర్చలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థుల కోసం అమ్మఒడి కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం దాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం అని పేరు పెట్టారు. 67 లక్షల మందికి విద్యార్థులకు పథకం ఇస్తామని 54 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు.. రెండో ఏడాది అరకొరగా ఇచ్చారు. నిబంధనల పేరుతో అనర్హుల సంఖ్యను పెంచారు. కరెంట్ బిల్లు 300 దాటినా పథకం కట్ చేశారని అన్నారు. ఇకపోతే శాసన మండలి నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. హోంమంత్రి వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు.

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

## ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
## రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం
## మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు



గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రక్షించండి మహా ప్రభో



కొత్తగూడెం

కోతులు, కుక్కల భారీ నుండి ప్రజలను కాపాడాలని, అవి చేసే దాడుల్లో పట్టణ ప్రజలు తీవ్ర గాయాలై ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు మునిగడప వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు భూక్య శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక వనందాస్ గడ్డలో కోతులు, కుక్కల సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. రామవరం ప్రాంతంలో కోతులు, కుక్కలు మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్నాయని, ప్రజలు భయాందోళన చెబుతున్నట్లు తెలిపారు. కోతులు ఇండ్లలో జొరబడి ఇంట్లోని వస్తువులను, కిరాణా సరుకులను చిందరవందర చేస్తూ, ఇంటిపైకి ఎక్కి రేకులు పగుల గొడుతున్నట్లు వెల్లడించారు. అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలి




## కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు

పాలేరు

విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు పేర్కొన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు, 4వ రోజు వెదుళ్ళ చెరువు గ్రామంలో కొనసాగుతున్నది. క్యాంపులో భాగంగా గ్రామంలో నిరక్షరాశ్యులు, నిరుద్యోగిత కారణాలపై సర్వే నిర్వహించ బడినది యువతకు గల అవకాశాలను తెలుపబడినవి. మధ్యాహ్నం నిర్వహించిన సమీక్ష అనంతరం జరిగిన సమావేశంలో, విద్యార్థులకు గల అవకాశాలు మనల్ని తెలుసుకోగల విషయాలను విద్యార్థి వికాసం విలువను శ్రీమతి రూపాదేవి వివరించారు. ఈ సమావేశంలో విద్యార్థులు యువత సామాజిక మాధ్యమాల ను సద్వినియోగం చేయక దుర్వినియోగం వల్ల వచ్చే విభిన్న సమస్యలు అనగా మానసిక, సామాజిక దుష్పరిణామాలను వ్యక్తిత్వ వికాసకులు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు , కార్తికేయ వివరించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ నారాయణరావు అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గ్రామ పెద్దలు కాంపాటి బాబు, కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో వాలంటీర్లు, యువత పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999